**ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం**
**వ్యవసాయ ఆర్థిక శాస్త్ర శాఖ**
**వ్యవసాయ కళాశాల, రాజేంద్రనగర్, హైదరాబాద్.**

☎: 040 - 24014573/20025052, ✆ 09989625201, Email: mipi.pjtsau@gmail.com

******

ప్రస్తుత ఈ పరిస్థితులను బట్టి రైతులు వచ్చే పంట కోత సమయంలో ధరలు ఏవిదంగాఉండునో తెలుసుకొనుటకు ఆసక్తితో ఉన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ కళాశాల, హైదరాబాద్, వ్యవసాయ అర్థిక విభాగం అద్వర్యంలో నడుస్తున్న నేషనల్ ప్రాజెక్ట్ ఆన్ మార్కెట్ ఇంటెలిజెన్స్ (NPMI) ప్రాజెక్టు వారు వివిధ రకముల పంటల ధరలను అంచన వేయుటకు రాష్ట్ర ప్రధాన మార్కెట్ల నుండి 12 సం!! ల నెలవారి మోడల్ ధరలు తీసుకొని విశ్లేషణ చేసినారు. ఈ విశ్లేషణ ఫలితాలు మరియు మార్కెట్ సర్వేలను అనుసరించి కోత సమయంలో, అనగా వచ్చే మూడు నెలలకు గాను ధర ఏవిధంగా ఉండునో అంచనా వేసినారు, దానిని అనుసరించి:

**ప్రత్తి :-** కాటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (CAI) వారు చెప్పిన విధముగా గత ఏడాది 11.2 మిలియన్ హెక్టార్లు కాగ ఈ సంవత్సరము ప్రత్తి పంట విస్తీర్ణం సుమారుగా 12.7 మిలియన్ హెక్టార్లు ఉంది. ప్రపంచంలో ప్రత్తి పండించే దేశాలలో భారత్ 2వ స్థానంలో ఉంది. ఈ సంవత్సరము ప్రత్తి ఎగుమతి 7.69 మిలియన్ బేల్స్‌గా ఉండవచ్చును. ఇది గత సంవత్సరముతో పోల్చితే ఈ సంవత్సరము 35% తక్కువగా ఉండవచ్చును, ఎందువలన అనగా చైనా దేశమునుండి తక్కువగా డిమాండ్ ఉన్నందున. కావున ప్రత్తి ధరలో అశించనంతగా ఈ సంవత్సరం పెరుగుదల ఉండకపోవచ్చును. ఈ వచ్చే మూడు నెలల కాలంలో ప్రత్తి ధర క్వింటాలుకు సుమారుగా రూ.4200-4600 వరకు ఉండవచ్చును.

**మొక్కజొన్న :-** అమెరికా వ్యవసాయశాఖ అంచనాల ప్రకారం భారత్‌లో మొక్కజొన్న ఉత్పత్తి, గత ఏడాది 23 మిలియన్ టన్నులతో పోలిస్తే ఈ ఏడాది 2014-15 తక్కువగా, సుమారు 21 మిలియన్ టన్నులు ఉండవచ్చునని అంచనా వేసినారు. రుతుపవనాల ఆలస్యం ప్రభావం కారణంగా ఖరీఫ్‌లో 57.8 లక్షల హెక్టార్లలో మాత్రమే నాట్లు వేసినారు. గత ఏడాదితో పోలిస్తే, 17 లక్షల హెక్టార్లు తక్కువగా నాట్లు వేసారు. 2014-15 ఖరీఫ్‌కు సంభందించి అక్టోబర్ నుంచి 2.5 మిలియన్ టన్నుల మొక్కజొన్న మాత్రమే ఎగుమతి అయ్యే అవకాశం ఉంది. గత ఏడాది 3.5 మిలియన్ టన్నులు ఎగుమతులు జరిగినాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో భారత్ నుండి వచ్చిన మొక్కజొన్న ధర ఎక్కువగా ఉండటం వలన ప్రపంచ విక్రయదారులు తక్కువ ధర ఉన్న దేశాలవైపు మొగ్గు చూపుతున్నారు. కావున ఈ సంవత్సరము మన ఎగుమతులు తక్కువగా ఉన్నాయి. వచ్చే మూడు నెలల కాలంలో మొక్కజొన్న ధర క్వింటాలుకు రూ.1150 - 1310 వరకు ఉంటుందని అంచన వేయడం జరిగింది.

**వేరుశనగ:-** మన దేశంలో ఖరీఫ్ 2014 ముగింపు సమయానికి పంట ఉత్పత్తి 7.65 మిలియన్ టన్నులుగా ఉంటుందని ఆశిస్తున్నాము. సకాలంలో కావలసిన మోతాదులో వర్షపాతం నమోదుకానందున రైతులు వేరుశనగ పంటనుండి ప్రత్తి పంట వైపు మరలినట్లుగా సమాచారం. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం వేరుశనగ ధర ఎక్కువగా ఉండవచ్చును. వచ్చే మూడు నెలల కాలంలో వేరుశనగ ధర క్వీటాలుకు రూ.4000-4600 వరకు ఉండవచ్చును.

**మిరపకాయ:-** ఈ పంట యొక్క ధరలు ఫిబ్రవరి 2015లో కొత్త పంట దిగుబడి వచ్చే వరకు స్థిరముగా ఉండే అవకాశం ఉంది. ఈ సంవత్సరము ఇప్పటివరకు 99వేల టన్నుల ఎండు మిరపకాయలు ఎగుమతి చేయగా, అందుకు గాను రూ.938.80 కోట్ల రూపాయల ఆదాయం వచ్చింది. ఈ సంవత్సరము అంతర్జాతీయంగా డిమాండ్ ఎక్కువగా ఉన్నందున ధర ఎక్కువగా ఉండవచ్చును. వచ్చే మూడునెలల కాలంలొ మిరపకాయు ధర క్వింటాలుకు రూ. 8600 - 9600 వరకు ఉండవచ్చును అని అంచనా వేయడం జరిగినది.

**గమనిక :** ప్రస్తుతం పెరుగొన్న ధరలు పంట రకం మరియు వాటి యొక్క నాన్యతను బట్టి భవిష్యత్తులో మారె అవకాశం ఉన్నది. అంతర్జాతీయ మార్కెట్లు మరియు ఎగుమతులు-దిగుమతుల వంటి కారకాల ప్రభావం ఉండె అవకాశం ఉంది.

ఈ సుచనలు గత డెటా మరియు గణాంకాల నమునాలను విశ్లేషించిన ఆధారంగా చేయబడినవి. కావున భవిషతులో పంట ధరల మార్పునకు సెంటర్ ఏవిధమైన బాధ్యత వహించదు.

* * * * * * * *